నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

విత్తనాలు, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న కొడంగల్ ఏడీఏ శంకర్ రాథోడ్

బొంరాస్‌పేట: ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ

పరిగి, మే 21: నకిలీ విత్తనాలు విక్రయించరాదని కొడంగల్ ఏడీఏ శంకర్ రాథోడ్ హెచ్చరించారు. మంగళవారం పరిగిలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి ప్రభాకర్‌రెడ్డితో కలిసి కొడంగల్ ఏడీఏ శంకర్ రాథోడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకు, ఇతర వివరాలను ఆయన తెలుసుకున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నకిలీవి ఎవరు విక్రయించినా కఠిన చర్యలు తప్పవన్నారు. కొనుగోలు చేసిన వాటికి ప్రతి రైతు రసీదు పొందాలని సూచించారు.

బొంరాస్‌పేట: డీలర్లు రైతులకు ప్యాకెట్లలో కాకుండా లూజు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తాండూరు సహాయ వ్యవసాయ సంచాలకులు రుద్రమూర్తి హెచ్చరించారు. మంగళవారం బొంరాస్‌పేట, తుంకిమెట్ల గ్రామాల్లోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. పలు రిజిష్టర్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులు డీలర్ల వద్ద లూజు విత్తనాలు కొనరాదని సూచించారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల కొన్న రైతులకు డీలర్లు తప్పక రసీదు ఇవ్వాలని, రసీదుపై రైతుపేరు, తండ్రి పేరు, ఊరుపేరు, ధర, ఫోన్ నెంబరు, లాట్ నెంబరు రాయాలని సూచించారు

విద్యుత్ సరఫరాలో అంతరాయం

బొంరాస్‌పేట, మే 21 : మండలంలోని కొత్తూరు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో లైన్ల మరమ్మత్తు కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తూరు, వడిచెర్ల మరియు 8 తండాలకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, మహాంతిపూర్, జానకంపల్లి, దుప్చెర్ల గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నేటి నుంచి రాకంచర్ల జాతర

పూడూరు, మే 21: పూడూరు మండలం రాకంచర్ల గ్రామ పరిధిలోని యోగలక్ష్మిన ర్సింహ్మ స్వామి ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు మాజీ సర్పంచ్ పెంటయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 22వ తేదీన ఉదయం 11 గంటలకు అఖండ దీపారాధన, ధ్వజారోహణం, నర్సింహ్మ జయంతి. 23న సాయంత్రం 6 గంటలకు తిరుమలనాథస్వామి కల్యాణోత్సవం, రాత్రి10గంటలకు రథోత్సవం కొనసాగనున్నట్లు తెలిపారు. 24 రాత్రి దోపోత్సవం, 25న ఉదయం 8:30 గంటలకు సహస్ర పుష్పార్చన నిర్వహిస్తారు. ఆఖరి రోజున 26 10:30 గంటలకు చక్రతీర్థము అందజేయనున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు హాజరై దేవుని ఆశీస్సులు పొందాలని కోరారు.

డీడీయుఎస్ఎల్‌హెచ్‌లో సర్టిఫికెట్ కోర్సులకు ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, మే 21: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ (ఆంధ్ర) మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌజ్‌లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికెట్ కోర్సులైన ఎంఎస్ ఆఫీస్ – ఇంటర్నెట్, ట్యాలీ ప్రైమ్, బ్యూటీషియన్ కోర్సులతో పాటు హెర్బల్ ప్రొడక్ట్స్, పేపర్ బ్యాగ్ మేకింగ్‌లలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ఈ కోర్సులలో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సులు విద్యార్థులు, నిరుద్యోగ యువత, గృహిణులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సీట్లు పరిమితమని, ముందుగా వచ్చిన వారికి ప్రథమ ప్రాధాన్యతగా సీట్లు కేటాయిస్తామన్నారు. కోర్సుల్లో చేరేందుకు ఎటువంటి వయోపరిమితి లేదని స్పష్టం చేశారు. కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. ఇతర వివరాలకు ఫోన్ నం: 995121 0441, 9701098541లో సంప్రదించాలని సూచించారు.

ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ పరీక్షల విభాగం, కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఉస్మానియా లాంగ్వేజ్ సర్టిఫికెట్ కోర్స్, ప్రీ డిగ్రీ కోర్స్, బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్ పరీక్షలను ఈ నెల 30వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు

PUBLIC NOTICE

Date: 21-05-2024

It is informed to the public in general that LIC Housing Finance Ltd, Kodangal Branch has entrusted filed No. 7001290001081 of Sri. S. Srinivas S/o Sri. S. Hanmaiah @ Chinna Hanmaiah to me for legal opinion. In the documents produced there is certified copy of one link documents i.e. Sale Deeds bearing No. **2772/2011 dated: 10-11-2011** executed by B. Rajender in favour of in favour of K. Veera Brahamam with respect to all that Plot nos 23 & 24 total admeasuring 263.75 sq. yds or 222.53 sq. mts situated in Sy.No.153 of Kodangal Village, Mandal & Municipality, Vikarabad District , under SRO Kodangal and bounded by **North:** Agricultural land of S. Srinivas **South:** Plot No.22 **East:** 33' Wide Road **West:** Plot No. 16. Upon enquiry it has been informed that the original has been lost.

The general Public is hereby cautioned not to deal with the person/persons who are in illegal possession of the documents. If any person/persons entering into any transaction with respect to the above-mentioned property basing on the lost document shall be doing so at their risk and such transactions shall not be honoured.

If the above document is found the same may be returned to the address given below with in 15 days from the publication of this notice.

If anyone has any claim/interest/dispute over the said property, the same may be reported to the undersigned within 15 days from the publication of the notice, failing which no further claim over the said property will be entertained.

Sd/- T.N. HARIPRIYA, Advocate
#2-17-76/2/46 Raghavendranagar Colony
Opp. Survey of India,Uppal Rd
Hyderabad-500039 (M):9848219788
Counsel for LICHFL HYA 0006

GENERAL PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Sri Musturi Mohammed Shahid and Smt. Shazia Nagendra Prasad Vaddadhi, R/o. Chandanagar, Hyderabad are intending to purchase the open Plot No. 8 in Sy.No. 89/3 AA1, admeasuring 116.88 Sq.yards or 97.72 Sq. meters, situated at Ward No. 4, Block No. 8, Alampally Village, Vikarabad Municipality and Vikarabad District from one Mr. Mehboob Khan, S/o. Late Mahmood Khan, R/o. H.No. 10-40-186, Indira Gandhipuram, Fathe Nagar, Sanath Nagar, Rangareddy District. If anyone have any objection including (The Family Members of Mr. Mehboob Khan) in respect of above Plot No. 8. You Contact me within the 7 days from the date of this General Public Notice.

Sd/- **CH. VENKATESH,**
B.Com., LL.B, Advocate
H.No. 4-11-Ra0009,
Ramaiahguda,
Vikarabad - 501 101,
Cell: 9160750916 / 8555809529.

దీర్ఘకాలిక వ్యాధులకు ఆటో హిమోథెరపీ

కొవిడ్ వ్యాక్సిన్ బాధితులకు వరం

చికిత్స విధానానికి ఆయుష్ ఆమోదం

ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలర్జీ చైర్మన్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ వెల్లడి

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 21(నమస్తే తెలంగాణ): మేజర్ ఆటో హిమోథెరపీ (ఓజోన్ థెరపీ) ద్వారా పలు దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని పలు అధ్యయనాల ద్వారా రుజువైందని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలర్జి చైర్మన్, పల్మనాలజిస్ట్, ఎలర్జీ సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ తెలిపారు. భారత ప్రభుత్వం ఆమోదించిన ఆయుష్ విభాగంలో ఇది కూడా ఒక చికిత్స విధానమని అన్నారు. ఈ చికిత్సా విధానంపై దేశంలో కొన్ని వందల మంది ఆయుష్ విభాగం వైద్యులు శిక్షణ పొందినప్పటికీ.. దీనిపై ప్రజల్లో సరైన అవగాహన లేక ఈ చికిత్సా విధానం పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదని చెప్పారు. ఓజోన్ థెరపీ చికిత్సా విధానంలో రెండు రకాల చికిత్సా పద్ధతులు ఉంటాయని, ఒకటి మైనర్ ఆటో హిమోథెరపీ చికిత్స విధానం 2. మేజర్ ఆటో హిమోథెరపీ విధానమని వివరించారు.

అల్లోపతిలో లేదు

ఈ చికిత్సా పద్ధతి క్లినికల్ ప్రాక్టీస్‌లో కూడా ఉన్నదని డాక్టర్ నాగేశ్వర్ తెలిపారు. అయితే దీనిపై అల్లోపతి వైద్యులకు శిక్షణ లేనందున ఇది అల్లోపతి విధానంలో అందుబాటులోకి రాలేదని అన్నారు. ఓజోన్ థెరపీ అనేది ప్రధానంగా 'న్యూరో డీజనరేటివ్ డిసీసెస్', వాస్కులార్ (రక్త నాలాలు, రక్తానికి సంబంధించిన) వ్యాధులకు వినియోగిస్తారని, దీని వల్ల ఉత్తమ ఫలితాలు ఉంటాయని తెలిపారు.

భయంకరమైన క్రిమి కీటకాలను ఎదుర్కొంటుంది

స్టఫలోకాకస్, ఏరియస్, ఇశ్చరిచియాకోలై, సూడోమోనాస్, ఎంటరోకాకస్ వంటి భయంకరమైన క్రిములు, కీటకాలను సమూలంగా నిర్మూలించే శక్తి ఈ ఓజోన్ థెరపీకి 99.6శాతం ఉన్నట్టు వైద్యపరిశోధనల్లో తేలిందని డాక్టర్ నాగేశ్వర్ తెలిపారు. కరోనా వ్యాధి విజృంభించిన సమయంలో ప్రపంచ నలుమూలల అతిపెద్ద వైద్య సంస్థల్లో కూడా ఎంఏహెచ్ (మేజర్ ఆటో హిమోథెరపీ) చికిత్సా విధానాన్ని వైరస్ క్రిములపై ప్రయోగించారని వివరించారు. సాధారణ రోగులే కాకుండా ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులపై కూడా ఈ చికిత్సా విధానాన్ని అమలుచేయగా, ఆసక్తికరమైన ఫలితాలు వెలువడ్డాయని చెప్పారు.

ఓజోన్ చికిత్సా పద్ధతి:

రోగి నుంచి ఐవీ ట్యూబ్ ద్వారా 50–100ఎంఎల్ రక్తాన్ని తీస్తారని, తరువాత ఆ రక్తాన్ని ఓజోన్‌తో కలిపి తిరిగి మళ్లీ అదే రోగికి ఎక్కిస్తారని డాక్టర్ నాగేశ్వర్ చెప్పారు. ఈ విధంగా 5 నుంచి 6 సైకిల్స్ చేసిన అనంతరం రోగి వ్యాధి నిరోధక శక్తి అద్భుతంగా పెరగడం, కొవిడ్ వల్ల రోగి రక్తం గడ్డ కట్టకుండా ఉండటం, రక్తంలో ఉన్న సైటోకైన్స్ విజృంభించకుండా కాపాడడం వంటి ఫలితాలు ఉంటాయని వివరించారు. ఈ చికిత్సా విధానంలో ఒక సైక్లింగ్‌కు 20–30 నిమిషాల సమయం పడుతుందని అన్నారు.

కొవిడ్ వ్యాక్సిన్ బాధితులకు వరం: డాక్టర్ నిర్లేప ప్రసాద్

కొవిడ్ ఇన్‌ఫెక్షన్ ప్రారంభంలోనే ఓజోన్ థెరపీ తీసుకుంటే ఉత్తమ ఫలితాలు కనిపిస్తున్నాయి. అంతే కాకుండా కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న తరువాత ఏర్పడే ఆటో ఇమ్యూన్ డిజార్డర్స్, రక్తం గడ్డకట్టే దుష్పరిణామాలు ఎదుర్కొనే రోగులకు ఈ చికిత్సా విధానం ఒక వరంగా చెప్పవచ్చు.

ఓజోన్ థెరపీ వల్ల కలిగే లాభాలు:

- కొవిడ్ రోగుల్లో ఆక్సిజన్ శాతం పడిపోకుండా రోగి ప్రాణాలను కాపాడుతుంది.
- ఖర్చులేని సులువైన చికిత్సా విధానం
- ఎలాంటి దుష్ప్రభావాలు లేని సురక్షితమైన చికిత్సా విధానం

గోల్డ్‌స్కీమ్ పేరుతో 4 కోట్లు వసూళ్లు

బిచాణా ఎత్తేసిన ముగ్గురు స్నేహితులు

సిటీబ్యూరో, మే 21 (నమస్తే తెలంగాణ): తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ పలువురి వద్ద నుంచి రూ.4 కోట్లు వసూలు చేసిన ముగ్గురు స్నేహితులపై సీసీఎస్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. విశాల్, వినయ్, అఖిల్ స్నేహితులు. తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తామంటూ గోల్డ్‌స్కీమ్‌ను తయారు చేశారు. తమ స్కీమ్‌లో రూ. 50 వేలతో చేరితో బంగారం మార్కెట్ రేట్ కంటే 10 శాతం తక్కువకు వస్తుందంటూ మొదట విశాల్ వాళ్ల దగ్గరి బంధువులను నమ్మించి డిపాజిట్లు సేకరించాడు. ఆ తరువాత దీనిని చైన్ సిస్టమ్‌లా మార్చేశారు. మొదటి గోల్డ్‌స్కీమ్‌లో పెట్టుబడి పెట్టిన వారికి.. మీరు పెట్టిన పెట్టుబడితో గోల్డ్ కొన్నాం.. దానిని తిరిగి మార్కెట్లో విక్రయించడంతో కొంత లాభం వచ్చింది.. అంటూ నమ్మిస్తూ కొన్ని డబ్బులు తిరిగి ఇస్తూ కొన్నాళ్లు నమ్మకం కుదుర్చుకున్నారు.

నమ్మకంగా ఉన్నారనే ఉద్దేశంతో చాలా మంది వీరి స్కీమ్‌లో చేరారు. డబ్బులు వసూలు చేసి, విలాసవంతమైన జీవితం గడుపుతూ తామంతా బంగారం వ్యాపారంలో లాభాలు ఆర్జిస్తున్నామంటూ బిల్డప్ ఇచ్చారు. ఇలా రూ. 4 కోట్లు వరకు వసూలు చేసి పరారయ్యారు. ఈ మోసంపై రామంతాపూర్‌కు చెందిన బాధితులు సీసీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బస్తీల్లో నకిలీ డాక్టర్ల ఆటకట్టు

జూబ్లీహిల్స్, మే 21: బస్తీల్లో దవాఖానలు పెట్టి.. అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శంకర్ దాదా ఎంబీబీఎస్‌లను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇటీవల మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారులు జరిపిన ఆకస్మిక దాడుల్లో పలువురు నకిలీ వైద్యుల గుట్టురట్టయింది. ప్రభుత్వ అనుమతులు లేకుండా బోరబండలో ప్రైవేట్ క్లినిక్‌లు నడుపుతున్న నకిలీ వైద్యులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎన్ఆర్ఆర్ పురంలో సైట్–3లో ఎంబీబీఎస్ సర్టిఫికెట్ లేకుండానే వెంకటేశ్వర క్లినిక్, ఏ యూ హెల్త్‌కేర్ పేర్లతో వైద్యులుగా చలామణి అవుతున్న రాజమౌళి, ఉదయ్‌కుమార్‌పై బోరబండ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నగరంలో ఎక్కువగా బస్తీలు ఉన్న బోరబండ, రహ్మత్‌నగర్ తదితర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని నకిలీ వైద్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. నకిలీ వైద్యులను కటకటాల వెనక్కు పంపడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా క్లినిక్‌లు నడుపుతున్న రాజమౌళి, ఉదయ్‌కుమార్‌ను విచారించి, పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంగళవారం బోరబండ ఎస్సై నాగుల్ మీరా తెలిపారు.

బంజారాహిల్స్‌లో మొబైల్ స్నాచింగ్

బంజారాహిల్స్, మే 21: నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి దుండగులు సెల్ ఫోన్ లాక్కుని పారిపోయారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.7లో నివాసముంటున్న అటోజో సేన్‌గుప్తా హయత్ ప్లేస్ హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత డ్యూటీ ముగించుకొని ఇంటికి నడుచుకుంటూ.. ఫోన్ మాట్లాడుతూ వెళ్తున్నాడు. మెరిడియన్ స్కూల్ సమీపంలోకి రాగానే వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు అతడి చేతిలోని సెల్‌ఫోన్‌ను లాక్కుని పారిపోయారు. బాధితుడు మంగళవారం ఉదయం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రౌడీషీటర్‌పై కేసు నమోదు

బంజారాహిల్స్, మే 21: మానసిక పరిస్థితి సరిగాలేకపోవడంతో తరచూ న్యూసెన్స్‌కు పాల్పడుతున్న రౌడీషీటర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి, ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ ఎల్ఎన్‌నగర్‌కు చెందిన అద్దునూరి లక్ష్మణ్(48) రౌడీషీటర్. గతంలో ఓ హత్య కేసులో జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చాడు. కాగా, గత కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో అతడు న్యూసెన్స్‌కు పాల్పడుతున్నాడు. ఇటీవల అతడి ఆరోగ్యం కూడా మరింతగా విషమించింది. దీంతో న్యూసెన్స్‌కు పాల్పడుతూ జనంపైకి రాళ్లు విసురుతున్నాడు. ఈమేరకు లక్ష్మణ్ కుమార్తె భవానీ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. అతడిపై సెక్షన్ 101 మెంటల్ హెల్త్‌కేర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయానికి తరలించారు.

■ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న రాజేశ్వరమ్మ

దోమ, మే 21: మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో క్రికెట్ అసోసియేషన్ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రూరల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు.ఈ క్రీడలు జూన్ 2 వరకు కొనసాగుతాయని క్రికెట్ అసోసియేషన్ టీం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, మల్లేశ్, శివకుమార్, కేశవులు, నరేశ్, మహేందర్,క్రికెట్ అసోసియేషన్ టీం సభ్యులు, క్రీడాకారులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

■ యూనిఫాం నాణ్యతగా కుట్టాలి

ఐకేపీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో

బొంరాస్‌పేట, మే 21 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంను నాణ్యతగా కుట్టాలని ఎంపీడీవో శ్రీదేవి మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. మంగళవారం మండలంలోని తుంకిమెట్లలో విద్యార్థుల యూనిఫాంను కుడుతున్న కేంద్రాన్ని ఆమె సందర్శించారు. మహిళలు కుడుతున్న యూనిఫాంను పరిశీలించారు. నాణ్యతతో పాటు సమయంలోగా పాఠశాలలకు అందివ్వాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్, ఐకేపీ సీసీ యాదయ్య, మహిళా సంఘం సభ్యురాలు చరిత పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

మంచి కుంట తండాలో పాఠశాల పనులను పరిశీలిస్తున్న అధికారులు

కులకచర్ల, మే 21 : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కులకచర్ల మండల ప్రత్యేక అధికారి సరళాదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్, రాంరెడ్డిపల్లి, అల్లాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలోని వివిధ పాఠశాలల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను ఆమె ఎంపీడీవో రామకృష్ణ నాయక్‌తో కలిసి పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభం కాకముందే పనులు పూర్తి చేసి విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వాహణ కమిటి సభ్యులకు సూచించారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల మరమ్మతులు, పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం, మైనర్ రిపేరింగ్ పనులు చేయిస్తున్నారన్నారు. ఈ పనులు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యంవహించకూడదని, పనులను దగ్గర ఉండి చేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభ, పంచాయతీ కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, సీసీ వెంకటయ్య, గ్రామస్తులు, ఏఏపీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంట్లో ఘర్షణ.. భార్య మృతి

ఉప్పల్, మే 21: భార్యాభర్తల మధ్య ఘర్షణ.. భార్య మృతికి దారితీసింది. ఈ ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రమేశ్, కమల దంపతులు. వీరు ఉప్పల్ బ్యాంక్‌కాలనీలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు తాతయ్య ఇంటికి వెళ్లారు. రమేశ్(35), కమల(30) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. భార్యాభర్తల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. రమేశ్ వివాహేతర సంబంధంపై కమల ప్రశ్నించింది. దీనితో ఆగ్రహం చెందిన రమేశ్ భార్యను నెట్టడంలో కిందపడిపోయింది. కోపంతో భార్య గొంతుపై కాలుతో తొక్కాడు. దీంతో కమల మృతి చెందింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఖరీదైన బైకులు.. సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు

నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

ఖైరతాబాద్, మే 21 : ఖరీదైన బైకులు పార్కింగ్ చేసి కనిపిస్తే చాలు కొట్టేస్తారు. ఏమారుపాటులో ఉంటే చాలు సెల్‌ఫోన్లు తస్కరిస్తారు. గత కొంతకాలంగా పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్న ఆ దొంగలను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ కథనం ప్రకారం.. జియాగూడ కుల్సుంపురలోని వాల్మీకినగర్‌కు చెందిన గోపి అఖిల్ అలియాస్ చిన్నూ (19), న్యూగంగానగర్‌కు చెందిన ఉప్పలపల్లి చరణ్ (25), ఓల్డ్ సబ్జిమండి ఉప్పర్‌బస్తీకి చెందిన పవార్ నితిన్ రావు (19) స్నేహితులు. తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో దొంగల ముఠాగా మారారు. ఖైరతాబాద్, రాజేంద్రనగర్, రాంగోపాల్‌పేట, గచ్చిబౌలి, గుడిమల్కాపూర్, కూకట్‌పల్లి, రాయదుర్గం పోలీసు స్టేషన్ల పరిధిలో సెల్‌ఫోన్ల స్నాచింగ్‌తో పాటు ఖరీదైన బైకులను దొంగతనం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు నిఘాను పెంచారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ప్రత్యేక బృందాలను నియమించారు. ఏసీపీ సంజయ్ కుమార్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజశేఖర్, ఢీఐ రామలింగారెడ్డి, ఎస్సై ఎ.మధుసూదన్‌తో కలిసి ప్రత్యేక బృందాలు మంగళవారం ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ వద్ద నిందితులను అరెస్టు చేశాయి. వారి వద్ద నుంచి ఒక కేటీఎం బైకు, నాలుగు హోండా యాక్టివా, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ట్రేడింగ్‌లో వెయ్యి శాతం లాభాలంటూ.. ₹33.26 లక్షలు కొట్టేసిన సైబర్‌నేరగాళ్లు

సిటీబ్యూరో, మే 21(నమస్తే తెలంగాణ): స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే లాభాలు ఎలా వస్తాయనే అంశంపై గైడెన్స్ ఇస్తామంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఒక ప్రకటనను చూసిన ఓ ప్రైవేట్ ఉద్యోగి రూ.33.2 లక్షలు పోగొట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూశాడు. అందులో సైబర్‌నేరగాళ్లకు సంబంధించిన వ్యాన్‌గార్డ్ గ్రూప్‌ను చూసిన బాధితుడిని ఇన్వెస్టుమెంట్ క్లబ్ గ్రూప్‌లో సభ్యుడిగా చేర్పించారు. ఆ తరువాత app.ypsooe.com యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఆ యాప్‌లో మొదటి తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టించి.. 7 శాతం నుంచి 20 శాతం వరకు లాభాలు వచ్చే విధంగా చేశారు. ఆ తరువాత 30 నుంచి 50 శాతం లాభాలు వస్తాయంటూ సూచించారు. ఇలా లాభాలు ఎక్కువగా వస్తుండటంతో వేల నుంచి రూ.10 లక్షలు, రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెరిగింది. పెట్టుబడి పెరుగుతుండటంతో యాప్‌లో నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకునే వెసులుబాటును నేరగాళ్లు బ్లాక్ చేశారు. అందులో కనిపించే డబ్బుతో రకరకాల షేర్లు కొనేందుకు అవకాశమిస్తూ వచ్చారు. ఈ విధంగా.. రూ.54 లక్షల విలువైన కొత్త షేర్స్ ఐపీఓ అలాట్ అవుతుందని చెప్పి.. పెట్టుబడి పెట్టాలని సూచించారు. బాధితుడు రూ. 30 లక్షలు బ్యాంకులో ఉన్నాయని, అంత మొత్తంలో షేర్స్ అలాట్ చేయమని సూచించాడు. అయితే, షేర్స్ అలాట్‌మెంట్ ఆటోమెటిక్‌గా జరుగుతుందని, రూ.54 లక్షలు తప్పని సరిగా పెట్టాల్సిందేనని సూచించారు. దీంతో బాధితుడు రూ.24 లక్షలు పెట్టుబడిగా పెట్టాడు.

ఆ తర్వాత రూ.98 లక్షల లాభాలొచ్చాయని, కొత్తగా రూ.4 కోట్ల షేర్స్ అలాట్ అయ్యాయని, మీరు డబ్బు డిపాజిట్ చేస్తే షేర్స్ మీకు వస్తాయంటూ నమ్మించారు. మొదలు పెట్టుబడిగా పెట్టిన వాటిల